ప్రజాజ్యోతి

వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

ఆదివారం 21-12-2025 పేజీలు : 06

# ఆశావాహుల కల నెరవేరేనా..

### టికెట్ల కేటాయింపుపై పార్టీల తర్జనభర్జన




నెక్కొండ డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి):

గ్రామ పంచాయతీ ఎన్నికల ముగింపుతో నెక్కొండ మండలంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయాలనుకొని, వివిధ కారణాలతో టికెట్ దక్కించుకోలేకపోయిన నాయకుల చూపు ఇప్పుడు రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలపై పడింది. “సర్పంచ్ ఎన్నికల్లో నిరాశ ఎదురైనా.. పరిషత్ ఎన్నికల్లోనైనా పార్టీ టికెట్ దక్కుతుందా?” అన్నదే ఇప్పుడు మండల రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

**ఆశావాహుల ఎదురుచూపు..**

పార్టీల వ్యూహం సర్పంచ్ ఎన్నికల సమయంలో సామాజిక సమీకరణాలు, రిజర్వేషన్లు, మరియు ఇతర రాజకీయ కారణాల వల్ల సమర్థులైన పలువురు నేతలకు పార్టీలు టికెట్లు నిరాకరించాయి. అప్పట్లో అసంతృప్తికి గురైన ఆశావాహులను బుజ్జగించే క్రమంలో, పరిషత్ ఎన్నికల్లో ప్రాధాన్యత ఇస్తామని పార్టీ అధిష్టానాలు హామీ ఇచ్చాయి. ఇప్పుడు ఎన్నికల నగారా మోగనుండటంతో, ఆ హామీలు నెరవేరుతాయా అన్న ఉత్కంఠ నెలకొంది. ఈసారైనా అవకాశం దక్కేనా?: సర్పంచ్ రేసులో వెనుకబడిన బలమైన నేతలు, తమకు ఎంపీటీసీ లేదా జడ్పీటీసీ టికెట్ ఇవ్వాలని గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. తాము పార్టీ కోసం చేసిన కృషిని పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నారు. పార్టీలకు సవాల్:సర్పంచ్ ఎన్నికల్లో టికెట్ రాని వారు స్వతంత్రులుగా పోటీ చేస్తే ఓట్ల చీలిక తప్పదని పార్టీలు భయపడుతున్నాయి. అందుకే, అసంతృప్త నేతలను శాంతింపజేయడానికి వారికి టికెట్లు ఇవ్వడమా లేక నామినేటెడ్ పదవుల భరోసా ఇవ్వడమా అనే అంశంపై నేతలు కసరత్తు చేస్తున్నారు.

మిగతా 3లో...

# స్వతంత్రుల చూపు

# కాంగ్రెస్ వైపు

## అధికార పార్టీలో చేరేందుకు సన్నాహాలు

- ఇండిపెండెంట్లలో సింహభాగం రెబల్ అభ్యర్థులే
- ఇప్పటికే ఎమ్మెల్యేలతో టచ్‌లోకి సర్పంచ్‌లు
- ప్రమాణ స్వీకారం ముగియగానే ముహూర్తం

వరంగల్, డిసెంబరు 20:

పంచాయతీ ఎన్నికల్లో స్వతంత్రులుగా బరిలోకిదిగి సర్పంచ్‌లుగా విజయబావుటా ఎగురవేసిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సన్నద్ధం అవుతున్నారా...? అంటే అవుననే సమాధానమే వినిపిస్తోంది. ప్రస్తుతం ఈవిషయం జిల్లావ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశం అవుతోంది. పంచాయతీ ఎన్నికలు జిల్లాలో మూడు విడతలుగా నిర్వహించిన సంగతి తెలిసిందే.



**అనేక మంది కాంగ్రెస్‌కు చెందినవారే..**

స్వతంత్రులుగా సర్పంచ్ ఎన్నికల బరిలో దిగిన వారిలో కాంగ్రెస్ రెబల్‌గా పోటీచేసిన వారే అధికంగా ఉన్నారు. చాలా ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ, ఆ పార్టీ మద్దతుతో సర్పంచ్ బరిలో దిగాలని భావించిన అనేక మందికి కొన్ని అనివార్య కారణాల వల్ల ఆ అవకాశం లేకుండాపోయింది. చివరి క్షణంలో కాంగ్రెస్ మద్దతు లభించక పదులసంఖ్యలో అభ్యర్థులు స్వతంత్రులుగా బరిలోకి దిగారు. అలాంటి వారిపై కాంగ్రెస్ ముఖ్య నాయకులకు నమ్మకం లేకనో, ఇతరులు బలమైన అభ్యర్థులుగా భావించడం వల్లనో అదే పార్టీ నుంచి ఇతరులకు ఎన్నికల్లో అవకాశం కల్పించారు. అయినప్పటికీ మొక్కవోని ధైర్యంతో ఎన్నికల్లో కాంగ్రెస్ రెబల్స్‌గా పోటీలో నిలిచి విజయం సాధించారు. అలా రెబల్స్‌గా బరిలోకి దిగిన వారు అనేక మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే కావడం గమనార్హం.




# క్రిస్మస్ వేడుకలు ఏర్పాట్ల పై సమీక్ష

- క్రిస్మస్ పండగను ప్రభుత్వ ఆదేశాల మేరకు వైభవంగా నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

మిగతా 4లో...

**వరంగల్ కలెక్టరేట్ డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి):** క్రిస్మస్ పండగను ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లా వ్యాప్తంగా వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు నియోజక వర్గానికి..

# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే నాగరాజు పరామర్శ




**హసన్‌పర్తి,డిసెంబర్-20(ప్రజాజ్యోతి):** హసన్‌పర్తి మండలం జయగిరి గ్రామానికి చెందిన ఆత్మకూర్ మార్కెట్ కమిటీ దర్శకులు పల్లె దయాకర్ తండ్రి పల్లె వీరయ్య అనారోగ్యంతో మ ృతి చెందగా, వారి నివాసానికి వెళ్లిన వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కేఆర్ నాగరాజు భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.తదనంతరం హసన్‌పర్తి పట్టణానికి చెందిన మెరుగు ఎన్టీఆర్ మొగిలి తల్లి మెరుగు బుచ్చమ్మ ఇటీవల మృతి చెందగా, వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే గ్రామాలకు మహర్దశ : ఎమ్మెల్యే రేవూరి



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 20, (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు ఉన్న నమ్మకమే సర్పంచ్ ఎన్నికల ఫలితాల్లో స్పష్టంగా కనిపించిందని పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.శనివారం హనుమకొండ భవాని నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నూతన కాంగ్రెస్ సర్పంచులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి నూతన సర్పంచులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు క ృతజ్ఞతలు తెలిపారు. విజయం సాధించిన సర్పంచులు ప్రజల్లోనే ఉండి గ్రామ సమస్యల పరిష్కారానికి క ృషి చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రామాల అభివ ృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరంతరం పని చేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గంలోని పలు గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# కాఫేడ్ సంస్థ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం




**వాజేడు, డిసెంబర్ 20, (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వాజేడు మండలంలోని ఏజెన్సీ ప్రాంతమైన శ్రీరామ్ నగర్ గ్రామంలో కాఫేడ్ స్వఛ్ఛంద సంస్థ డైరెక్టర్ లూర్దు రాజు ఆదేశాల మేరకు మెగా వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎం.ఎల్.హెచ్.పి నవీన్ పాల్గొని మహిళలను, వ ృద్ధులను, తదితర 110 మంది రోగులను పరీక్షించి కాఫేడ్ స్వఛ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మందుల కిట్ లను అందజేసి ఎలా వేసుకోవాలో వివరించారు. అనంతరం నవీన్ మాట్లాడుతూ శీతకాల వ్యాధులపై అవగాహన కల్పించి చలికి తగు జాగ్రత్తల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ వేణు గోపాల్, హెల్త్ అసిస్టెంట్ జయంత్, తిరుపతిరావు, ఏఎన్ఎం రాజ్యలక్ష్మి, సంస్థ వెంకటాపురం కోఆర్డినేటర్ గొంది హనుమంత్, వాజేడు మండల కోఆర్డినేటర్ గొంది కామేష్, వాజేడు మండల యానిమేటర్స్ పి.స్వరూప, రమాదేవి, భాస్కర్, ప్రసాద్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 23 న ' మీ డబ్బు మీ హక్కు ప్రత్యేక శిబిరం

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి) :** ప్రజలు క్లెయిమ్ చేసుకోని ఆర్థిక పరమయిన ఆస్తులను తిరిగి పొందేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మీ డబ్బు - మీ హక్కు కార్యక్రమంలో భాగంగా ఈ నెల 23 న జనగామ కలెక్టరేట్ లో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. ఈ శిబిరం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ఏళ్ల తరబడి క్లెయిమ్ చేయని బ్యాంకు డిపాజిట్లు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్లు, భీమా పాలసీలు తదితర ఆర్థిక ఆస్తులు యజమానులకు చేరేలా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రజల సొమ్ము ప్రజలకే చేరాలన్న ఉద్దేశ్యంతో ఆర్బీఐ, ఐఆర్డిఎఐ, పిఎఫ్ఆర్డిఏ వంటి జాతీయ స్థాయి సంస్థలు, బ్యాంకులు, భీమా కంపెనీలు ఉమ్మడిగా ఈ శిబిరాలను నిర్వహిస్తున్నాయన్నారు శిబిరంలో ఆస్తులు క్లెయిమ్ ల విధానం పై మార్గ నిర్దేశం చేస్తారన్నారు. బ్యాంకుల్లో పదేళ్లకు పైగా క్లెయిమ్ చేయని డిపాజిట్లు ఉన్న పౌరులు ఉద్గం వెబ్ సైట్ ద్వారా సులభంగా వివరాలు తెలుసుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రెడ్‌క్రాస్ సర్వ సభ్య సమావేశం వాయిదా

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 20, (ప్రజా జ్యోతి):** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ జిల్లా శాఖ సర్వ సభ్య సమావేశం వాయిదా పడింది. 23 డిసెంబర్‌కు నిర?యించిన సమావేశాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 30 డిసెంబర్ (మంగళవారం) ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు.సుబేదారి సమీక ృత కార్యాలయ భవనంలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో సమావేశం జరుగుతుందని, సభ్యులందరూ తప్పక హాజరుకావాలని చైర్మన్ మరియు పాలకమండలి సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపు

**ఎమ్మెల్యే రేవూరి**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 20, (ప్రజా జ్యోతి):** విద్యార్థుల్లో స ృజనాత్మక శక్తి, ఆలోచనలను పెంపొందించేందుకు




వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడతాయని పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. హనుమకొండలోని సెయింట్ పీటర్ పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్ర ద ర్శ న % - - % 2 0 2 5 ముగింపు కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ, విద్యార్థుల్లో సైన్స్‌పై ఆసక్తి పెంచి భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడంలో ఇలాంటి ప్రదర్శనలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి బహుమతులు అందజేశారు.

# ఐనవోలు జాతరకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

**మంత్రి కొండా సురేఖ**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 20: (ప్రజా జ్యోతి):**ఐనవోలు శ్రీ మల్లికార్జునస్వామి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు.శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో జనవరి 13 నుంచి ప్రారంభమయ్యే ఐనవోలు జాతర ఏర్పాట్లపై వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్‌లతో కలిసి మంత్రి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యుత్, తాగునీరు, పారిశుధ్యం, వైద్య సేవలు, ట్రాఫిక్, పార్కింగ్, భద్రతపై ప్రత్యేక ద ృష్టి సారించాలని సూచించారు. 24 గంటల విద్యుత్ సరఫరా, మొబైల్ టాయిలెట్లు, 108 వాహనాలు, ఆర్టీసీ ప్రత్యేక బస్సులు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. మహిళల భద్రతకు మహిళా పోలీసులను కేటాయించాలని, అక్రమ మద్యం నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు మాట్లాడుతూ సామాన్య భక్తులకు ఇబ్బందులు కలగకుండా దర్శన ఏర్పాట్లు చేయాలని, జాతర బందోబస్తులో పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు. కలెక్టర్ స్నేహ శబరీష్ జాతర ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు.సమీక్ష అనంతరం జాతర పోస్టర్లను మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్ ఆవిష్కరించారు.

# ఆశావాహుల కల నెరవేరేనా...

## టికెట్ల కేటాయింపుపై పార్టీల తర్జనభర్జన

నెక్కొండ డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి): గ్రామ పంచాయతీ ఎన్నికల ముగింపుతో నెక్కొండ మండలంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయాలనుకొని, వివిధ కారణాలతో టికెట్ దక్కించుకోలేకపోయిన నాయకుల చూపు ఇప్పుడు రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలపై పడింది. "సర్పంచ్ ఎన్నికల్లో నిరాశ ఎదురైనా.. పరిషత్ ఎన్నికల్లోనైనా పార్టీ టికెట్ దక్కుతుందా?" అన్నదే ఇప్పుడు మండల రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

**ఆశావాహుల ఎదురుచూపు..**

పార్టీల వ్యూహం సర్పంచ్ ఎన్నికల సమయంలో సామాజిక సమీకరణాలు, రిజర్వేషన్లు, మరియు ఇతర రాజకీయ కారణాల వల్ల సమర్థులైన పలువురు నేతలకు పార్టీలు టికెట్లు నిరాకరించాయి. అప్పట్లో అసంతృప్తికి గురైన ఆశావాహులను బుజ్జగించే క్రమంలో, పరిషత్ ఎన్నికల్లో ప్రాధాన్యత ఇస్తామని పార్టీ అధిష్టానాలు హామీ ఇచ్చాయి. ఇప్పుడు ఎన్నికల నగారా మోగనుండటంతో, ఆ హామీలు నెరవేరుతాయా అన్న ఉత్కంఠ నెలకొంది. **ఈసారైనా అవకాశం దక్కేనా?:** సర్పంచ్ రేసులో వెనుకబడిన బలమైన నేతలు, తమకు ఎంపీటీసీ లేదా జడ్పీటీసీ టికెట్ ఇవ్వాలని గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. తాము పార్టీ కోసం చేసిన కృషిని పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నారు. **పార్టీలకు సవాల్:**సర్పంచ్ ఎన్నికల్లో టికెట్ రాని వారు స్వతంత్రులుగా పోటీ చేస్తే ఓట్ల చీలిక తప్పదని పార్టీలు భయపడుతున్నాయి. అందుకే, అసంతృప్త నేతలను శాంతింపజేయడానికి వారికి టికెట్లు ఇవ్వడమా లేక నామినేటెడ్ పదవుల భరోసా ఇవ్వడమా అనే అంశంపై నేతలు కసరత్తు చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పెరిగిన పోటీగ్రామాల్లో పట్టున్న నాయకులు సర్పంచ్ పదవి దక్కకపోవడంతో, ఎంపీటీసీ సభ్యులుగా గెలిచి మండల స్థాయిలో చక్రం తిప్పాలని భావిస్తున్నారు.

**టికెట్ కేటాయింపులో ప్రాధాన్యత:**

గత ఎన్నికల సమయంలో త్యాగం చేసిన వారికి, పార్టీ విధేయులకు ఈసారి ఎంపీటీసీ, జడ్పీటీసీ టికెట్ల కేటాయింపులో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కేడర్ నుంచి ఒత్తిడి పెరుగుతోంది. **మండల పీఠంపై కన్ను:** ఎంపీటీసీ స్థానాల్లో గెలిచిన వారే మండల అధ్యక్ష పదవిని నిర?యిస్తారు కాబట్టి, బలమైన అభ్యర్థులను బరిలోకి దించితేనే పీఠం దక్కుతుందని పార్టీలు భావిస్తున్నాయి. ఈ క్రమంలో సర్పంచ్ ఎన్నికల్లో నిరాశ చెందిన సమర్థులైన నేతలే పార్టీలకు దిక్కుగా కనిపిస్తున్నారు. సర్పంచ్ ఎన్నికల్లో చేజారిన అవకాశాన్ని పరిషత్ ఎన్నికల్లోనైనా అందుకుంటామా లేదా అని ఆశావాహులు ఆశగా ఎదురుచూస్తున్నారు. పార్టీ అధిష్టానాలు పాత హామీలను నిలబెట్టుకొని వారికి టికెట్లు ఇస్తాయా? లేక కొత్త సమీకరణాలతో మళ్ళీ మొండిచేయి చూపుతాయా? అన్నది వేచి చూడాలి. నెక్కొండ మండలంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ టికెట్ల వేట రాజకీయ వేడిని పెంచుతోంది.

# తాగునీటి కోసం ఖాళీ బిందెలతో మహిళలు మున్సిపల్ కార్యాలయం నందు నిరసన కార్యక్రమం




నర్సంపేట డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి) : గత 20 రోజులుగా 1వ వార్డులో మంచి నీరు రాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని.. 1వ వార్డు మాజీ కౌన్సిలర్ మున్సిపల్ అధికారులకు విషయాని తెలియజేసిన..మున్సిపల్ అధికారులు సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించకపోవడంతో..నేడు మున్సిపల్ కార్యాలయం నందు ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం మాట్లాడుతూ గత సంవత్సరం నుండి పలుచోట్ల మిషన్ భగీరథ పైప్లైన్ లీకేజీలు ఉన్నాయని కొన్ని ఇళ్లకు మిషన్ భగీరథ పైప్లైన్ కనెక్షన్స్ ఇవ్వలేదని అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పైప్ లైన్ లీకేజ్ మరమ్మతులు చేయాలని,ఇళ్లల్లోకి పైప్లైన్ కనెక్షన్స్ లేని వారికి కొత్త కనెక్షన్ ఇచ్చి,ట్రయల్ రన్ చేయాలని కోరడం జరిగిందని అన్నారు..కానీ ప్రభుత్వం అధికారుల నిర్లక్ష్యంతో మిషన్ భగీరథ పైప్లైన్ మరమ్మతులు చేయకుండా.పాత నల్ల నీరు పైప్ లైన్ బంద్ చేసి..మిషన్ భగీరథ నల్ల నీళ్లు విడిచిపెట్టగా..నీళ్లు వృధాగా రోడ్లపైనే పోవడం జరుగుతుందని నీళ్లు ఇళ్లల్లోకి రావడం లేదని అన్నారు..ఈ విషయాన్ని మున్సిపల్ ఏఈ కి మరి అసిస్టెంట్ ఏఈ దృష్టికి తీసుకెళ్లిన నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు..మున్సిపల్ అసిస్టెంట్ ఏఈ మాట్లాడుతూ నీళ్లు అలానే వస్తాయని..పైనుండే నీళ్లు వస్తలేవు..మీరెవరు మమ్ముల్ని అడిగేందుకు అని నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నారు అని తెలిపారు..ఒక స్థానిక మాజీ కౌన్సిలర్ గా ప్రజల తరఫున మాట్లాడి పోరాడే హక్కు నాకు ఉంటది అని.. సమస్య వచ్చినప్పుడు కచ్చితంగా అధికారులను నిలదీసి అడుగుతా అని అన్నారు.. ఒక ప్రజా ప్రతినిధికే కాదు %c% ప్రతి ఒక్క పౌరుడికి ప్రజల తరఫున పొట్లాడి హక్కు ఉంటది అని తెలియజేశారు..ఈ విషయంపై జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు..మాజీ సీఎం కేసీఆర్ ప్రతి ఇంటికి స్వచ్ఛమైన మంచినీరు అందించాలని.. మహోత్తర లక్ష్యంతో మిషన్ భగీరథ పథకాన్ని తీసుకురావడం జరిగిందని. కానీ గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ %c% మిషన్ భగీరథ పథకాన్ని ముందుకు తీసుకువెళ్లడంలో విఫలమయ్యారని అన్నారు..ఇప్పటికైనా అధికారులు 1వ వార్డును సందర్శించి ఎక్కడైతే మిషన్ భగీరథ లీకేజీలు ఉన్నాయో పూర్తిస్థాయిలో లీకేజీ మరమ్మతులు చేసి..ఇళ్లల్లోకి పైప్ లైన్ కనెక్షన్స్ లేనివారికి..కొత్త కనెక్షన్స్ ఇచ్చి 1వ వార్డు ప్రజలకు పూర్తిస్థాయిలో మంచినీరు అందించే విధంగా చేయాలని కోరారు.అదే విధంగా వారు మాట్లాడుతూ నర్సంపేట పట్టణ అభివృద్ధికై మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి (టీ యు ఎఫ్ ఐ డి సి) నుండి 42కోట్ల నిధులు తీసుకురావడం జరిగిందని.వారి కులదైవమైన వీరబ్రహ్మేంద్రస్వామి గారి మీద ప్రమాణం చేస్తూ 42 కోట్లలో 1వ వార్డుకు 1 కోటి 80 లక్షల రూపాయలు పెద్ది సుదర్శన్ రెడ్డి గారు కేటాయించడం జరిగింది ఉన్నారు.ఆనాడే మున్సిపల్ లో తీర్మానమై %c% టెండర్ ప్రక్రియ కూడా పూర్తి కావడం జరిగిందని..1వ వార్డ్ సంబంధించిన పనుల టెండర్ పైసలు కూడా తానే చెల్లించడం జరిగిందని.కానీ ప్రస్తుత ఎమ్మెల్యే 1వ వార్డు నుండి 9వ వార్డు వరకు టెండర్ అయి ఉన్న పనులను రద్దు చేశారని..ఎందుకు రద్దు చేయవలసిందో సమాధానం చెప్పాలని కోరారు.రాజకీయ కుట్రతో రద్దు చేసిన పనులను..త్వరలో రీటెండర్ వేసి పనులు ప్రారంభించాలని..లేనియెడల ప్రజలు తిరగబడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎండి అబ్దుల్ పాషా, దంచనాదుల సతీష్, కూరపాటి క్రిస్టఫర్,సంకినేని హనుమంతరావు, దంచనాదుల రాజు,మొగిలిచర్ల లక్ష్మి, భూక్య మంజుల, భూక్య సునీత, జాటోత్ విజయ,నల్లబెల్లి మంజుల, లౌడియ విజయ,ఎండి గౌస్య బేగం,ఎండి కౌసర్,ఎండి హసీనా,ఎండి జరీనా, ఎండి సాజియా,ఎండి నూర్, జాటోత్ రమేష్,ఎండి సర్వర్, బోడ శివరామకృష? , శ్రీ పెళ్లి రమా, మల్యాల నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన ఊరు రుణం తీర్చుకుంటా

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ గౌడ్**

**-అభివృద్ధే లక్ష్యంగా ముందు అడుగు వేస్తున్న అంకుషాపూర్ గ్రామ సర్పంచ్ బైకాని రామా బాలరాజు యాదవ్**



తరిగొప్పుల డిసెంబర్ 20 ప్రజాజ్యోతి : హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి....తరిగొప్పుల మండలం లోని అంకుషాపూర్ గ్రామానికి హుస్నాబాద్ నుంచి అంకుషాపూర్ గ్రామానికి బస్ సౌకర్యం అందుబాటులో లేక మా పుట్టిన ఊరికి బస్ సౌకర్యం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కి వివరించగా..... వెంటనే స్పందించిన మంత్రి ఓఎస్డీ గారికి ఫోన్ చేసి తక్షణమే బస్ సౌకర్యం కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు..... అడుగగానే స్పందించిన మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు....అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బైకానీ రామ బాలరాజు యాదవ్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ శాలువతో సత్కరించారు.

## కుమారస్వామి పార్థివ దేహానికి నివాళులర్పించిన నాయకులు



వర్ధన్నపేట, డిసెంబర్ (20) ప్రజా జ్యోతి: వర్ధన్నపేట మండలం కక్షీయాల గ్రామానికి చెందిన గ్రామ టెంపుల్ చైర్మన్ కట్ట వెంకటయ్య సోదరుడి కుమారుడైన కట్ట కుమారస్వామి అనారోగ్యంతో ఈరోజు మరణించడం జరిగింది ఈ విషయం వర్ధన్నపేట శాసనసభ్యులు కెఆర్ నాగరాజు దృష్టికి ఏంసి చైర్మన్ నరకుడు వెంకటయ్య ఉపసర్పంచ్ నాంపల్లి రవీందర్ తీసుకెళ్ళడం జరిగింది. వారి ఆదేశానుసారం మృతుడు కుమారస్వామి భౌతిక దేహాని కి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాంపెల్లి రవీందర్,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుజ్జ రవీందర్ రెడ్డి,టెంపుల్ చైర్మన్ కట్ట వెంకటయ్య, మండల మైనార్టీ అధ్యక్షుడు ఎండి అక్బర్ , మహిళా మండల నాయకురాలు ఇందిరమ్మ కమిటీ సభ్యులు తీగల సునీత గౌడ్ రెండవ వార్డు సభ్యులు ఎండి రషీద్ ,కాంగ్రెస్ యువ నాయకులు కొండ్రతి సంతోష్, తదితరులు చేవ్వల్ల బీరప్ప లు పాల్గొన్నారు.

## పర్వతగిరి మండల నూతన ఎంఈఓ గా బాధ్యతలు చేపట్టిన ఏ బిక్షపతి

పర్వతగిరి, డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి): పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారిగా సీనియర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఏ. బిక్షపతి మండల విద్యావనరుల కేంద్రం లో బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఆయన కొంకపాక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తున్నారు. పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తానని, విద్యావ్యవస్థ లో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా పనిచేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత ఎంఈఓ లింగారెడ్డి, ఎమ్మార్సీ సిబ్బంది, వివిధ పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు నూతన ఎంఈఓ బిక్షపతి కి శుభాకాంక్షలు తెలిపారు.



# క్రిస్మస్ వేడుకలు ఏర్పాట్ల పై సమీక్ష

**- క్రిస్మస్ పండగను ప్రభుత్వ ఆదేశాల మేరకు వైభవంగా నిర్వహించాలి**

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**




**వరంగల్ కలెక్టరేట్ డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి):** క్రిస్మస్ పండగను ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లా వ్యాప్తంగా వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు నియోజక వర్గానికి 2 లక్షలు ఖర్చుతో మూడు నియోజక వర్గాల వారిగా వరంగల్ నర్సంపేట వర్ధన్నపేట తహసీల్దార్లకు ఏర్పాట్లు పురమాయించారు. ఈ పండుగ ఏర్పాట్లను అధికార యంత్రాంగం డబ్ల్యూఎంసి కమిషనర్, డిపిఒ, ఎలక్ట్రిసిటీ, పోలీస్ తదితర శాఖల అధికారుల కు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించుటకు తగు ఏర్పాటు చేయాలని, గత క్రిస్మస్ పండగలో ఏదేని అవాంతరాలను పునరావృతం కాకుండా చూడాలని జిల్లా మైనారిటీ అధికారిని ఆదేశించారు.ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయం తో పని చేయాలని, పండగ వాతావరణం శాంతి యుతంగా, ఆనందంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్య క్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి వరంగల్ నర్సంపేట ఆర్డీవో లు సుమా ఉమారాణి లు, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, సంబంధిత మండలాల తాసిల్దార్లు, దీన్ దయాల్ పాస్టర్, వినయ్ పాస్టర్, దావీద్ కొండ, ప్రభాకర్, ఎమ్మెస్ రాజు మాడ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసే కుట్రను ఖండించాలి



**పాలకుర్తి డిసెంబర్20/ ప్రజా జ్యోతి /** ఉపాధి హామీ చట్టాన్ని పథకం గా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సోమసత్యం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల సోమన్న, ఆల్ ఇండియా కిసాన్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాన్యపు విజేందర్ ( వేరువేరుగా)విమర్శించారు. శనివారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ ఉపాధి కరువై గ్రామాల నుంచి పట్ట ణాలకు వలసలు పెరుగు తున్నాయని,పేదలు, వ్యవసాయ కార్మికులు, దళితులు. వామపక్షాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అప్పటి యూపీఏ ప్రభుత్వం పై పోరాడి 2005లో ఈ చట్టాన్ని సాధించుకున్నారని తెలిపారు.ఉపాధి హామీ చట్టం కోట్లాదిమంది జీవన ప్రమాణాలు పెంచేందు దోహదం చేసిందని, కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం కాంగ్రెస్పై ఉన్న కోపాన్ని పేద రైతు కూలీలపై అన్యాయం చేస్తూ కొత్త చట్టాన్ని రద్దు చేయాలని అన్నారు ఇప్పటి వరకు 100% నిధులు ఇస్తున్న కేంద్రం 60 శాతం ఇస్తామని మిగిలిన 40 శాతం రాష్ట్రాలు భరించేలా అమలు చేయడం చట్టం లక్ష్యాన్ని విరమించు కోవాలని అన్నారు నూతన ఉపాధి పథకాన్ని వ్యతిరేకించా లని ఉపాధికి గ్యారెంటీ ఇచ్చే పాత చట్టాన్ని అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వంపై ప్రజాస్వామ్యవాదులు, ప్రజా సంఘాలు పోరాడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మాసంపల్లి నాగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు మల్లారాజు నరేష్, జె శోభన్, పెండ్లి భాస్కర్, ఏ సమ్మయ్య, ఏ నాగరాజు, ఎల్లయ్య, కత్తుల అశోక్, తోట రాజు, జి కొమరమ్మ, పి ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బ్లూమింగ్ బడ్స్ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




**రాయపర్తి డిసెంబర్ 20 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని బ్లూమింగ్ బడ్స్ పాఠశాలలో శనివారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు గా వ్యవహరించి పాఠాలు బోధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయినిగా రిత్విక, ఉపాధ్యాయులుగా ఐశ్వర్య ,రాకేష్ , ప్రతీక్, మనోజ్, విక్కి నాయక్, సాస్విని, సాకృతి, వర్షిత్ వ్యవహరించారు. పాఠశాల కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు/ప్రిన్సిపల్ ఎనగందుల సంతోష్ , పాఠశాల డైరెక్టర్లు కళ్యాణ్ గౌడ్, వేణు మరియు ఉపాధ్యాయులు రాజు, సునీల్, సుమలత, శ్రీవాణి, పద్మ, చైతన్య, శైలజ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్ధన్నపేట సి ఐ శ్రీనివాసరావు, రాయపర్తి ఎస్ ఐ ముత్యం రాజేందర్ హాజరై స్వయం పరిపాలన దినోత్సవం లోఉపాధ్యాయులు గా వ్యవహరించిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి పౌరులని ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని చదివి తాము చదివిన పాఠశాలతో పాటు విద్య నేర్పిన గురువులకు చదువుకున్న పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి లో నూతన సర్పంచ్‌లకు సన్మానం

**ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షులు ఝాన్సి రాజేందర్ రెడ్డి**



**పాలకుర్తి డిసెంబర్ 20/ ప్రజా జ్యోతి /** మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలలలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో గెలిచిన నూతన సర్పంచ్‌లను శని వారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షులు ఝాన్సి రాజేందర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ప్రజలు ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో గ్రామాల్లో అభివృద్ధి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూరియా కోసం ప్రత్యేక యాప్

**శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న వ్యవసాయ శాఖ**



**ఖానాపూర్/డిసెంబర్ 20(ప్రజా జ్యోతి):** రాష్ట్రవ్యాప్తంగా రైతులకు యూరియా అందించడానికి ప్రభుత్వం ప్రత్యేక యాప్ రూపొందించింది. ఈ నేపథ్యంలో ఖానాపూర్ మండలం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులను యాప్ లో నమోదు చేసే ప్రక్రియ కోసం అధికారులకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. మండలంలోని అశోక్ నగర్, ఖానాపూర్, బుధరావుపేట రైతు వేదికలలో ఆయా క్లస్టర్ పరిధిలోని అధికారులకు వ్యవసాయ శాఖ అధికారులతో శిక్షణ తరగతులు ఏర్పాటు చేశామని ఏవో శ్రీనివాస్ తెలిపారు. ఈ నెల 22 నుంచి యాప్ లో నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే యూరియా అందుతుందన్నారు. ఈ కార్యక్రమాలలో ఏఈవోలు రాజ్ కుమార్,అంకుషావలి, జ్యోతి, చందన, పంచాయతీ కార్యదర్శులు బాలు, రజిత, సుధాకర్, దివ్య, రవి, వివిధ గ్రామాల కారోబార్లు, రైతులు పాల్గొన్నారు.

## సీనియర్ ఫోటోగ్రాఫర్లకు సన్మానం



**వెంకటాపూర్/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్(ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన మోదం శ్రీనివాస్ మహావీర్ ఫోటో స్టూడియో,దేశిని మహేందర్ గౌడ్ శ్రీరామ ఫోటో స్టూడియో, లక్ష్మీదేవిపేటకు చెందిన బీరెల్లి రమేష్ రవి రాజా ఫోటో స్టూడియోలకు చెందిన వారికి సన్మానం జరిగింది.ఉమ్మడి వరంగల్ జిల్లా అసోసియేషన్ ఏర్పాటై 50 సంవత్సరాల పూర్తిచేసుకున్న సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న సీనియర్ ఫోటోగ్రాఫర్లకు హన్మకొండ లోని కాళోజీ కళాక్షేత్రంలో శనివారం వారికి సన్మానం నిర్వహించారు.ఫోటోగ్రాఫర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్,ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గాదె లింగ మూర్తి,అసోసియేషన్ కమిటీ సభ్యులచే శాలువాలతో సత్కరించి మెమెంటో అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఫోటో గ్రాఫర్ల సంఘం బలోపేతానికి తమ వంతు కృషి చేశామని రాబోయే రోజుల్లో కూడా సంఘం అభివృద్ధిలో పాలు పంచుకుంటామని అన్నారు. ఫోటోగ్రఫీసంఘంలో సుమారు 20 సంవత్సరాల క్రింద చేరి సంఘంలో ఎనలేని సేవలు చేసినందుకుగాను ఈ సత్కారం మాకు లభించిందని వారు ఆనందం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ సభ్యులతో పాటు వెంకటాపూర్ మండల ఫోటోగ్రాఫర్లు రామప్ప ఫోటో గ్రాఫర్లు అభినందించారు.

# 25 ఏండ్ల తర్వాత పోలీసు స్టేషన్ ముందు పనులు షురూ

**ఏటూర్ నాగారం డిసెంబర్ 20 ప్రజా జ్యోతి :**
ఏటూర్ నాగారం మండల కేంద్రంలో నీ స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట 163వ జాతీయ ప్రధాన రహదారి పనులను అధికారులు ప్రారంభించారు. రోడ్డు నిర్మాణంతో రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యం గా ఉంటుందని స్థానికులు తెలిపారు కాగా 2001లో అప్పటి పీపుల్స్ వార్ నక్సల్స్ పోలీస్ స్టేషన్ ను పేల్చి వేసిన విషయం తెలిసిందే ఆ మార్గం ఇటీవల మంత్రి సీతక్క తెరిపించడం జరిగింది. రోడ్డు అధ్వానంగా ఉంది కాగా 25 ఏండ్ల తర్వాత రోడ్డు కు పూర్తి స్థాయిలో పనులు చేపట్టారూ. రోడ్డు నిర్మాణం పనులు చేస్తుండటం తో ప్రజలు



హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**నర్సంపేట మునిసిపల్ అభివృద్ధికి రూ.30 కోట్లు మంజూరు**

**నర్సంపేట, డిసెంబర్ 20:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కలిసి పలు అంశాలు, అభివ ృద్ధి పనులపై కలిశారు. ఈ సందర్భంగా నర్సంపేట



మునిసిపల్ పరిధిలో పలు అభివ ృద్ధి పనులకు ముఖ్యమంత్రి ప్రత్యేక నిధుల నుండి 30 కోట్లు మంజూరు, అతి త్వరలో జీఓ జారీ చేయనున్నట్లు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు.

# రోడ్డు భద్రత సామాజిక బాధ్యత

- **రోడ్డు భద్రత నియమాలు అందరూ పాటించాలి**
- **రవాణా,బీసీ సంక్షేమశాఖా మంత్రి పొన్నం ప్రభాకర్**
- **జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు-2026పై వీడియో కానారేన్స్ ద్వారా సమీక్ష**
- **ములుగు జిల్లా కలెక్టర్ దివాకర**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
రోడ్డు భద్రత సామాజిక బాధ్యత అని రవాణా,బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు-2026 రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక ృషా?రావు,రవాణా,ఆర్ అండ్ బీ శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్,లా అండ్ ఆర్డర్ ఏడీజీ మహేష్ ఎం భగవత్, జాతీయ రహదారుల,ఆర్టీసీ, పోలీస్,వైద్య ఆరోగ్య శాఖా అధికారులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్లతో హైదరాబాద్ నుండి వీడియో కానారేన్స్ ద్వారా సమీక్షాసమావేశం శనివారం నిర్వహించగా ముల జిల్లా కలెక్టరేట్ వీడియో కానారేన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర.ఓఎస్డీ శివం ఉపాధ్యాయ,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో కలసి పాల్గొన్నారు.ఈ సందర్బంగా రవాణా,బీసీ సంక్షేమశాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. గతంలో రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించే వారని,గత ఏడాది నుండి మాసోత్సవాలు చేపడుతున్నామని తెలిపారు.రాష్ట్రంలో గత ఏడాది 7,949 మంది రోడ్డు ప్రమాదాల్లో మ ృతిచెందారని తెలిపారు.జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలపై ఈ నెల ఆఖరులోగా జిల్లా స్థాయిలో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించాలని, కార్యక్రమం నిర్వహణపై యాక్షన్ ప్లాన్ సిద్దంచేయాలని ఆదేశించారు.నేషనల్ హైవే, ఆర్ అండ్ బి,పీఆర్,పోలీస్, రవాణా శాఖా అధికారులు సంయుక్తంగా జిల్లాలోని బ్లాక్ స్పాట్లను గుర్తించాలని సూచించారు.అన్ని శాఖల అధికారుల సమన్వయంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.భద్రత మాసోత్సవాలపై విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించాలని తెలిపారు.ఈకార్యక్రమంలోఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్,స్వచ్ఛందసంస్థల సహకారంతీసుకోవాలని,నెలరోజులుట్రాఫిక్‌వాలంటీర్లనునియమి ంచాలనిసూచించారు.అనంతరం వారిని అభినందిస్తూ సర్టిఫికెట్లు



అందించాలని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు దగ్గరలోని ఆసుపత్రిలో వైద్యం అందించాలని సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ చేసిందని, రోడ్డు ప్రమాద బాధితుల వైద్యానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థికసాయం అందిస్తుందని, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన వారికి పారితోషికం ఇస్తుందని చెప్పారు.రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని స్పష్టం చేశారు. అనంతరం ములుగు జిల్లా కలెక్టర్ దివాకర జిల్లా అధికారులతో మాట్లాడుతూ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలసందర్భంగాజిల్లాలో రహదారిభద్రతపైఅవగాహన సదస్సులు నిర్వహించుటకు,ఆయా విద్య సంస్థల్లో విద్యార్థులకు వ్యాసరచన,డ్రాయింగ్ఇతరపోటీలునిర్వహించుటకు,నేషనల్‌హైవే ,ఆర్అండ్‌బీ, పీఆర్,పోలీస్,రవాణా శాఖా అధికారులు సంయుక్తంగాసర్వేనిర్వహించి,ప్రణాళికలుసిద్ధంచేయాలనిఅధికార ులను ఆదేశించారు.ఈ వీడియో కానారేన్స్ లో జిల్లా రవాణా శాఖా అధికారి శ్రీనివాస్, డిఈఓ సిద్ధార్థరెడ్డి,నేషనల్ హైవేస్ డిఈ కుమారస్వామి, పీఆర్ ఈఈ అజయ్ కుమార్, ఆర్అండ్ బీ ఈఈ శ్యామ్ సింగ్,మున్సిపల్ కమిషనర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.


# ఉపాధి హామీ చట్టాన్ని స్కీమ్‌గా మార్చడం దుర్మార్గం: రమేష్

**దేవరుప్పుల డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి)–**
ఉపాధి హామీ చట్టాన్ని స్కీమ్‌గా మార్చడం దుర్మార్గమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారపు రమేష్ విమర్శించారు. దేవరుప్పుల మండలంలో శనివారం నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని వారు మాట్లాడారు. నరేగాను నిర్వీర్యం



చేసి పేదలను ప్రభుత్వ దయపై ఆధారపడేలా కేంద్రం కుట్ర చేస్తోందన్నారు. నూతన మార్పులను తీసేసి ఉపాధికి గ్యారెంటీ ఇచ్చే పాత చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన అరూరి



**వర్ధన్నపేట డిసెంబర్ 20, ప్రజా జ్యోతి :**
వర్ధన్నపేట మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన భాషబోయిన కుమారస్వామి, ప్రసాద్, సిద్ధూ ల తండ్రైన లక్ష్మీనారాయణ ఇటీవల మరణించగా శనివారం వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను, అలాగే దమ్మన్నపేట గ్రామానికి చెందిన పసునూరి రాజశేఖర్ తండ్రి ఐన ఆదినారాయణ దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ .

# ముందస్తు క్రిస్మస్ సందర్భంగా ములుగులో ర్యాలీ

**- రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేసిన రమేష్ వర్మ**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా కేంద్రంలో క్రిస్మస్ క్యారల్స్ ఆధ్వర్యంలో ముందస్తు



ఏసుక్రీస్తు పుట్టిన రోజు క్రిస్మస్ సందర్భంగా శనివారం ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజాసేన వ్యవస్థాపకుడు బొమ్మకంటి రమేష్ వర్మ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఏసు క్రీస్తు దేవుని పుట్టినరోజు ఒక పండుగలా జరుపుకోవడం చాలా సంతోషమని పాస్టర్లు అందరు కలిసి ఈ కార్యక్రమం చేయడం చాలా సంతోషమని అన్నారు. సేవకులు,సిస్టర్స్, బ్రదర్స్ పాల్గొని విజయ వంతం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ ప్రజాసేన వ్యవస్థాపకుడు బొమ్మకంటి రమేష్ వర్మ ఆధ్వర్యంలో ములుగు ఏరియా హాస్పిటల్ లో ఏసు క్రీస్తు పుట్టినరోజు సందర్భంగా అనారోగ్యంతో బాధపడు తున్న వారికి పండ్లు,బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ పాస్టర్,ఐజాక్ కుమార్ పాస్టర్, జోనత్ పాస్టర్,పాల్ పాస్టర్, శ్రీమన్ పాస్టర్,ప్రభు చిత్తం పాస్టర్,రాజ్ కుమార్ పాస్టర్, సాంబయ్య పాస్టర్,కాకి అశోక్,వార్డ్ మెంబర్ బోయిని సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# టిఎన్జీఓస్ యూనియన్ భవనంలో ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లాకేంద్రంలోని టిఎన్జీఓస్ భవనంలో టిఎన్జీఓస్



యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షుడు పోలు రాజు,జిల్లా కార్యదర్శి మేడి చైతన్య ఆధ్వర్యంలో శనివారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పోలు రాజు మాట్లాడుతూ.. డిసెంబర్ 25న ఏసుక్రీస్తు జన్మదిన%శీ% సందర్భంగా క్రైస్తవులు ప్రపంచవ్యాప్తంగా ఎంతో పవిత్రంగా భావిస్తూ ప్రేమ శాంతి సంతోషాలను పంచుకోవడానికి జరుపుకునే వేడుక క్రిస్మస్ అని అన్నారు. ఈ సందర్భంగా యూనియన్ భవనంలో క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, అసోసియేట్ అధ్యక్షుడు వి. ఉదయ్ కుమార్ రెడ్డి, కోశాధికారి అంబి కుమార స్వామి,ఉపాధ్యక్షులు కే. సరిత, ప్రదీప్,గడ్డం రమాదేవి, అంగన్వాడీ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు ఎనగందుల సునీత,పంచాయతీ సెక్రెటరీల ఫోరం జిల్లా అధ్యక్షుడు పిట్టల రవి,క్రైస్తవ ఉద్యోగులు, యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో ఈవేడుకలలో పాల్గొన్నారు.

# ఈ నెల 22 సోమవారం నాటి గ్రీవెన్స్ రద్దు

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి) :** రేపు సోమవారం (ఈ నెల 22 న) అన్ని గ్రామ పంచాయతీ లలో జరిగే మొదటి సమావేశంలో భాగంగా..సర్పంచ్, వార్డ్ సభ్యుల ప్రమాణ స్వీకరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమాన్ని ఎంపీడీఓ, తహసీల్దార్ లు పర్యవేక్షణ చేయాలిసి ఉంటుందన్నారు. అందువల్ల ( సోమవారం) ఈ నెల 22 న జరగాలిసిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించగలరని కోరారు.

# కొడకండ్ల ఎంపీడీఓ కార్యాలయంలో 'కుళ్లు' కంపు కొడుతున్న ఆవరణ

## కళ్ళు మూసుకున్న అధికారులు!



**కొడకండ్ల, డిసెంబర్ 20 ( ప్రజాజ్యోతి ) :** ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన ఎంపీడీఓ కార్యాలయం ఇప్పుడు మురికికూపంగా మారింది. ఇటీవల ముగిసిన జీపీ ఎన్నికల పుణ్యమా అని, అక్కడ పనిచేసిన సిబ్బందికి వడ్డించిన భోజనాల వ్యర్థాలను రోజుల తరబడి తొలగించకపోవడంతో కార్యాలయ ఆవరణ అంతా కంపు కొడుతోంది. అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితిలో స్థానికులు నరకం చూస్తున్నారు. ఎక్కడ చూసినా విస్తరాకులు, ఎండిపోయిన అన్నం, కుళ్లిపోయిన పదార్థాలతో కార్యాలయం పరిసరాలు గలీజుగా మారాయి. గాలిలో చేరుతున్న ఈ కంపుతో స్థానికులు వాయు కాలుష్యానికి గురై శ్వాస సంబంధిత సమస్యలు వస్తాయని ఆందోళన చెందుతున్నారు. దుర్వాసనతో ఊపిరి ఆడని వైనం అంటూ స్థానికులు మండిపడుతున్నారు.నిమ్మకు నీరెత్తినట్లు ఎంపీడీఓ: తన కార్యాలయం ఎదుటే ఇంత అసహ్యకరమైన దృశ్యం కనిపిస్తున్నా, ఎంపీడీఓ మాత్రం ఏమీ పట్టనట్లు వ్యవహరించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇది విధి నిర్వహణలో ఘోరమైన నిర్లక్ష్యమని ప్రజలు మండిపడుతున్నారు.కలెక్టర్ గారూ చర్యలు తీసుకోండి: స్వఛ్ భారత్ నినాదాలు చేస్తున్న పాలకులు, కనీసం ఒక ప్రభుత్వ కార్యాలయాన్ని శుభ్రంగా ఉంచుకోలేకపోవడం సిగ్గుచేటని స్థానికులు వాపోతున్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ గారు జోక్యం చేసుకొని, బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న ఎంపీడీఓపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు."ప్రభుత్వ కార్యాలయమే ఇలా ఉంటే, ఇక గ్రామాలను ఏం బాగు చేస్తారు? తక్షణమే ఈ చెత్తను తొలగించి, అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానిక నివాసితులు అంటున్నారు.

# జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ కోచ్ మామిడి శెట్టి రవీందర్

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 20:** గణపురం మండలం కేంద్రంలో ప్రభుత్వ జడ్పీఎస్ఎస్ హైస్కూల్ ఆవరణంలో నిర్వహించనున్న భూపాల్ పల్లి జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ 40 సంవత్సరాలు పైబడిన క్రీడాకారుల కు ఈ టోర్నమెంట్ నిర్వహించనున్నందిన క్రీడాకారులు జిల్లాలోని అన్ని గ్రామాల నుండి పాల్గొనగలరని పాల్గొనే క్రీడాకారులు ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకొని క్రీడా ప్రాంగణానికి 11 గంటల సమయానికి వచ్చినతర్వాతనే టీములు డ్రా తీయబడతాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడలో గెలుపొందిన జట్టుకు విన్నర్స్ జట్టుకు తగిన బహుమతి అందించబడుతుందని క్రీడాకారులందరూ ఈ క్రీడల్లో పాల్గొనవలసిందిగా కోచ్ మామిడి శెట్టి రవీందర్ కోరారు.

# విపత్తుల నిర్వహణ సన్నద్ధతపై 22న ప్రయోగాత్మకంగా మాక్ ఎక్సర్ సైజ్

## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి) :** ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వాటిని సమర్థవంతంగా ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై ఈ నెల 22వ తేదీన జిల్లాలో ప్రయోగాత్మక రీతిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న టేబుల్ టాప్ (మాక్) ఎక్సర్ సైజ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత శాఖల అధికారులను శనివారం టెలి కాన్ఫరేన్స్ ద్వారా ఆదేశించారు. వరదలు, పారిశ్రామిక ప్రమాదాలు, విపత్తులు సంభవించిన సమయాలలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం నివారించేందుకు చేపట్టాల్సిన తక్షణ చర్యలపై సన్నద్ధతను పెంపొందించేందుకు వీలుగా జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ) సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 22న అన్ని జిల్లాలలో మాక్ ఎక్సర్ సైజ్ ను నిర్వహించాలని ఆదేశించిన నేపథ్యంలో విపత్తుల నిర్వహణపై చేపట్టనున్న మాక్ ఎక్సర్ సైజ్ కార్యక్రమం ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష జరిపారు. ప్రభుత్వం విపత్తుల నిర్వహణ విషయంలో అప్రమత్తతను పెంపొందించేందుకు ఈనెల 22న మాక్ ఎక్సర్ సైజ్ నిర్వహించాలని ఆదేశించిందని అన్నారు. ఇది ప్రయోగాత్మక కార్యక్రమం అయినప్పటికీ పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. విపత్తులు సంభవించినప్పుడు అందుబాటులో ఉండే వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలను అప్రమత్తం చేయడం, లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రదేశాలకు తరలించడం, పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడం, లోలెవల్ వంతెనలు, కాజ్ వేల గుండా రాకపోకలను నిషేధించడం, ఎస్.డీ.ఆర్.ఎఫ్ బృందాలు తక్షణ సహాయక చర్యలు చేపట్టడం, అంబులెన్సులు, లైఫ్ బోట్స్, లైఫ్ జాకెట్స్ అందుబాటులో ఉంచడం, రెస్క్యూ టీంలు, మెడికల్ టీంలను ఏర్పాటు చేయడం, ఇతర సహాయక చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాల్సి ఉంటుందన్నారు. తద్వారా ఆస్తి, ప్రాణ నష్టాన్ని నివారించేందుకు ఎక్కువగా ఆస్కారం ఉంటుందని అన్నారు. 22వ తేదీ నాటి మాక్ ఎక్సర్ సైజ్ సందర్భంగా ఈ తరహా అన్ని చర్యలు ప్రయోగాత్మకంగా చేపట్టేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మాక్ ఎక్సర్ సైజ్ ను నిర్వహించడం వల్ల విపత్తులను ఎదుర్కొనే విషయంలో ఏ మేరకు సన్నద్ధత కలిగి ఉన్నామనే విషయం వెల్లడి అవుతుందని, ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే వాటిని సరి చేసుకునేందుకు, అవసరమైన పరికరాలను సమకూర్చుకునేందుకు అవకాశం కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సంబంధిత శాఖల అధికారులు అందరూ మాక్ ఎక్సర్ సైజ్ ను పూర్తి స్థాయిలో విజయవంతం చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుందని, క్షతగాత్రులకు అత్యవసర వైద్య సేవలు అందించేలా వైద్య బృందాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. విపత్తుల సమయంలో నీటిపారుదల, అగ్నిమాపక, విద్యుత్, రహదారుల, పోలీస్, రెవెన్యూ, వైద్య, పౌరసరఫరాల తదితర శాఖల అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన గంగం నర్సింహారెడ్డి



**తరిగొప్పుల డిసెంబర్ 20 ప్రజాజ్యోతి:** జనగామ జిల్లా డిసిసి ఉపాధ్యక్షుడు, కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ గంగం నర్సింహారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించిన కుటుంబాలను పరామర్శించారు.నర్మేట మండల కేంద్రంలో ఈరోజు ఉదయం 5 గంటలకు అనారోగ్యంతో బాధపడుతూ 80 సంవత్సరాల వయస్సులో మృతి చెందిన బూస ఐలయ్య విషయం తెలుసుకొని గంగం నర్సింహారెడ్డి వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో నర్మేట గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గోపగోని శ్రీధర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రజ్ఞాపురం శ్రీధర్, బూస అంజయ్య, తీగుళ్ల భూపతి రెడ్డి, ముద్దం గట్టయ్య, బనుక అంజయ్య తదితరులు పాల్గొన్నారు.అలాగే తరిగొప్పుల మండల కేంద్రంలో గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో 90 సంవత్సరాల వయస్సులో మృతి చెందిన జీడిగం విజయలక్ష్మి కుటుంబాన్ని కూడా గంగం నర్సింహారెడ్డి పరామర్శించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెబుతూ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తరిగొప్పుల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి, చేర్యాల వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ అర్జుల పోసిరెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు కాలువ రాజు, వార్డ్ మెంబర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# వివిధ గ్రామాలలో మృతుల కుటుంబలను పరామర్శించిన

## మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి





గణపురం మండలం బస్వరాజ్పల్లి గ్రామ వాసి కట్ల సాయిలు, బూడిదల స్వామి సీతరాంపురం గ్రామ వాసి మర్రి వెంకటయ్య, బాలాజీ రామాచారి - సంధ్య, ఎలకపల్లి రమేష్ అదే విధంగా బంగ్లాపల్లి గ్రామ వాసి ధరంసోత్తు సమత, మారపాక భాగ్య ఇటీవల మరణించగా నేడు వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలియచేసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి వారి వెంట బి అర్ స్ మండల పార్టీ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి పరశురాంపల్లి సర్పంచ్ ఉడుత సాంబయ్య సీతారాంపూర్ సర్పంచ్ తోట రాకేష్ నాయకులు మార్త శ్రీనివాస్ మంద అశోక్ రెడ్డి చింతరెడ్డి పాపిరెడ్డి పరశురాంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు కృష్ణ యాదవ్ సీతారాంపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు వైనాల వెంకటేష్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర నాల్గో మహాసభలు విజయవంతం చేయండి

## -తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్


**మహాముత్తారం,డిసెంబర్ 20. ప్రజాజ్యోతి :**
తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర 4వ మహాసభల కరపత్రాలనుతెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు శనివారం ఆవిష్కరించారు.అనంతరం తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్) జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎదురైనా సమస్యల వల్ల ఉద్యమకారులు తెలంగాణ ఐక్య కార్యాచరణ కమిటీగా ఏర్పడి క్షేత్ర స్థాయి ఉద్యమాలకు పూనుకున్నారు. అమరుడు గద్దర్ నాయకత్వంలో ఉద్యమకారులందరూ తెలంగాణ వ్యాప్తంగా శాంతియాత్ర చేశారు. కేసీఆర్ ఆమరణ దీక్ష తెలంగాణ సమాజంలో కదలిక తీసుకువచ్చింది కేంద్ర ప్రభుత్వం 2009 డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ మొదలు పెడుతున్నట్లు ప్రకటించి వెనువెంటనే వెనక్కి తగ్గింది.ఈ సందరరేగా విద్యార్థి జేఏసీ ఏర్పడింది.రాజకీయ జేఏసీ ఉనికిలోకి వచ్చింది.మళ్ళీ తెలంగాణ ఉద్యమంలో చురుకుతనం మొదలైంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో తెలంగాణ ఉద్యమకారులందరు ఏకమై 2010 అక్టోబర్ 9న అమరుడు గద్దర్ నాయకత్వంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టిపిఎఫ్) ఏర్పడింది. పార్లమెంట్లో తెలంగాణ బిల్లులు ప్రవేశపెట్టాలని డిమాండ్తో టీపీఎఫ్ పని చేసింది. తెలంగాణలో ప్రజాస్వామ్యం పునరుద్దించాలని లక్ష్యంతో తన కార్యకర్తలను రూపొందించుకుంది.అమరులు గద్దర్ ఆకుల భూమయ్య మద్దిలేటి నాయకత్వంలో పనిచేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో టిపిఎఫ్ క్రియాశీలక పాత్ర పోషించింది 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా కొత్త రాష్ట్రంలో ప్రజాస్వామిక హక్కులు అమలు కోసం అనేక ఉద్యమాలు నిర్వహించింది కేసీఆర్ అమలు చేసిన ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాజీలేకుండా సంస్థ పోరాడింది.



ఈక్రమంలో కెసిఆర్ ప్రభుత్వం 2018 నుంచి నిర్బంధాన్ని అమలు చేసి టీపీఎఫ్ నాయకులను కార్యకర్తలు అరెస్టు చేసి జైలు పాలు చేసింది.అయినా కూడా సంస్థ తిరిగి తన బలాన్ని కూడగట్టుకుని ప్రజల్లో పనిచేస్తూనే ఉంది.ఈక్రమంలో రాష్ట్ర నాలుగోమహాసభలుజరుపుకోవడానికిసంసిద్ధమయింది.ఈసభల కు అధిక సంఖ్యలో ప్రజాస్వామ్యవాదులు విద్యార్థులు కార్మికులు రైతులు మహిళలు పాల్గొని ఈనెల 28 29 తేదీలలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు మహాసభలను విజయవంతం చేయాలని కిరణ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాసి పార్వతి. తెలంగాణ అసంకటిత కార్మిక సమాఖ్యల రాష్ట్ర కార్యదర్శి ఐతు బాపు. తుడుం దెబ్బ జిల్లా నాయకుడు గడ్డం లచ్చన్న. గొట్టం ఎల్లన్న. ఆదివాసి మహిళా నాయకురాలు గడ్డం సమ్మక్క. స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# హింగే మహేందర్ ఆధ్వర్యంలో గండ్ర వెంకట రమణ రెడ్డి ని కలిసిన నారాయణపూర్ ప్రజా ప్రతినిధులు మరియు గ్రామ పెద్దలు

**ప్రజాజ్యోతి రేగొండ డిసెంబర్ 20:**
ఈ రోజు హింగే మహేందర్ ఆధ్వర్యంలో నారాయణపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గారిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చారు.అనంతరం రమణ రెడ్డి గారు గెలుపొందిన అభ్యర్థులను అభినందించి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు,బి.ఆర్.ఎస్ నాయకులు మొటం మొగిలి, మోటం నర్సయ్య,మోటం భద్రయ్య, మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అలాగే గండ్రవెంకటరమణ రెడ్డి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ లో చేరిన రత్న రమేష్ మరియు తనుగుల శ్రీకాంత్



కాంగ్రెస్ నుండి బి ఆర్ ఎస్ లో చేరినారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం పేదలకు పండ్ల పంపిణీ చేసిన బీజేపీ యువత

**( ప్రజా జ్యోతి ):ముస్తాబాద్: డిసెంబర్ 20:**
ఇటీవల జరిగిన ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) బలపరిచిన అభ్యర్థి మట్ట వెంకటేశ్వర రెడ్డి అత్యధిక మెజారిటీతో ఘన విజయం సాధించడంతో స్థానిక యువత హర్షం వ్యక్తం చేశారు.ఈ సందరరేగా శనివారం గంభీరావుపేట మండలంలోని ఒక స్వఛరేద సంస్థలో నివసిస్తున్న పేదలు, వ ృద్ధులు, అనాధలకు ముస్తాబాద్‌కు చెందిన బీజేపీ యువకులు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ, ముస్తాబాద్ మండలంలోనే మేజర్ గ్రామపంచాయతీని బీజేపీ అత్యధిక మెజారిటీతో గెలుచుకోవడం శుభసూచకమని పేర్కొన్నారు. నేటి నుంచి ముస్తాబాద్ గ్రామపంచాయతీకి మంచి రోజులు ప్రారంభమయ్యాయని అన్నారు.కరీంనగర్ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ గారి అండదండలతో ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీని అభివ ృద్ధి పథంలో నడిపించడంలో సర్పంచ్ మట్ట వెంకటేశ్వర రెడ్డి ముందుండి నాయకత్వం వహిస్తారని తెలిపారు. గతంలో ఆయన ముస్తాబాద్ మండలంలో జెడ్పీటీసీగా




చేసిన సేవలు మరువలేనివని అన్నారు.అదే తరహాలో ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీని ఉమ్మడి కరీంనగర్ జిల్లాకే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఈ ఘన విజయానికి సహకరించిన మేజర్ గ్రామపంచాయతీ ప్రజలకు సర్పంచ్ మట్ట వెంకటేశ్వర రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అన్నారు.ఈ కార్యక్రమంలో స్వఛరేద సంస్థ నిర్వాహకులు మలుగారి నర్సాగౌడ్తో పాటు బీజేపీ నాయకులు ఎదునూరి గోపి, రంజాన్ వెంకటేష్, దీటి రాహుల్, అబ్రమేని అరుణ్ కుమార్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి పరామర్శ

## మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి

**రాయపర్తి డిసెంబర్ 20 ప్రజా జ్యోతి:**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జగన్నధపల్లి గ్రామంలో గ్రామమాజీ సర్పంచ్, బద్దం రంగా రెడ్డి శనివారంఅనారోగ్యంతో మరణించగా మాజీ మంత్రి ఎర్రవెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వారి పార్థివ దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన రాయపర్తి మండల మాజీ ఎం పీ పీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ నాయకులు బద్దం వేణుగోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పర్వతగిరి సర్పంచ్ కి ప్రతాప్ యూత్ సభ్యుల సన్మానం



**పర్వతగిరి, డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి):**
పర్వతగిరి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మొదటి విడత పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి చిదురు శంకర్ అత్యదిక మెజారిటితో గెలుపొందిన సందరరేగా ప్రతాప్ యూత్ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, సర్పంచ్ చిదురు శంకర్,టౌన్ అధ్యక్షులు కుసం రామచందర్ లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కాంగ్రెస్ వంగ సాయి క ృష?, ప్రతాప్ యూత్ అధ్యక్షులు ముక్కెర హరీష్, గౌరవ అధ్యక్షులు ముక్కెర సుధాకర్,జంగ మణి కుమార్,నూనే మణి కుమార్, జంగ సంజయ్, చెవ్వ రాము ,పిట్టల ప ృద్వి,కొండ సాయి,బండారి దిలీప్,జంగ సదానందం,జంగ శివ, మరియు తధితరులు పాల్గొనారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

## రాజారాం పల్లి గ్రామంలో విషాదం

**ధర్మారం,డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి న్యూస్):**



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామానికి చెందిన మంతెన నగేష్ (49) గురువారం తన అత్తగారి గ్రామమైన ధర్మారం మండలంలోని చామనపల్లి గ్రామానికి భార్య లావణ్యతో కలిసి ఓ కార్యక్రమానికి వెళ్లాడు.నగేష్ కు గత ఆరు నెలల క్రితం నుండి హైబీపీతో మెదడులో రక్తం గడ్డకట్టి చికిత్స పొందుతున్నాడు.దీనివల్ల అతడు తరచూ నిద్ర లేమితో బాధ పడేవాడు.చామనపల్లి గ్రామంలో శుక్రవారం ఉదయం నిద్ర నుండి లేచి బహిరూమీకి వెళ్ళొస్తానని భార్య లావణ్య కు చెప్పి తన సొంత ట్రాలీ ఆటోలో బొట్లవనపర్తి గ్రామ శివారుకు వెళ్లి నిద్రలేమి వ్యాధి భరించలేక అక్కడ పురుగుల మందు త్రాగాడు. నగేష్ ఇంతకీ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువులు అతని కోసం పలు గ్రామాలను గాలించగా నగేష్ బొట్లవనపర్తి గ్రామ శివారులో ఉన్నట్లు తెలుసుకున్న నగేష్ బావమరిది సుందరగిరి చంద్రయ్య అతన్ని అంబులెన్స్ లో కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ కు తీసుకువెళ్లి చికిత్స చేయిస్తుండగా చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మ ృతి చెందాడు.నగేష్ భార్య మంతెన లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ధర్మారం ఎస్సై ఎం.ప్రవీణ్ కుమార్ కేసు నమోదు చేశారు.కాగా మ ృతునికి భార్య,ఒక కూతురు,కుమారుడు ఉన్నారు.అందరితో కలిసిమెలిసి ఉండే నగేష్ మ ృతి పై రాజారాం పల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.నగేష్ అంతిమయాత్రలో స్థానిక సర్పంచ్ సంఘ రమేష్,మాజీ ఎంపీటీసీ మల్లేశంతో పాటు ఆయన బంధువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.